

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ -రాజాపూర్

బారానగర్ మండలంలోని బోడ్ జానపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సర్పంచుల సంగం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,బోడజానంపేట మాజీ ఎంపీటీసీ బాలయ్య ,బాలనగర్ మండల యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్,రాజాపూర్ మండల యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్,రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, బోడజానం పేట గ్రామ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 29 మార్చి 2023



ప్రజలకు పన్ను..కార్పొరేట్లకు మాఫీ

- ప్రధాని ఆవాస్ యోజన కింద ఇంటికి 10 లక్షలు ఇవ్వాలి
- లౌకిక ప్రజాశక్తి శక్తులు ఏకం కావాలి
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ పాతాళంలోకి తొక్కాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలకు పన్నులు కార్పొరేట్లకు మాఫీలు చేయాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ అన్నారు. సీపీఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు జనచేతన్య యాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.... తమ పార్టీలో ఉన్న అవినీతిపరులను వదిలి సిబిఐ పేరుతో ప్రతిపక్ష నాయకుల ను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ గోద్రా సంఘటనపై రిపోర్టు అందజేసిన బిబిసిని షేధించి తన మూర?త్వాన్ని నిరూపించుకున్నారన ఆయన అన్నారు. మోడీ బీసీ అయితే దేశంలో బీసీ గణన ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీ గర్జన చేస్తే సంక్షేమ పథకాలు అమలు చేయడమే గాక రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందన్న భయంతో మోడీ బీసీ గమన చేయడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ తమిళనాడు కేరళ రాష్ట్రాల రద్దు చేసేందుకు ఎత్తిస్తున్న మోడీ ఆదానిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన బిజెపి ప్రభుత్వానికి ఇక అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని ఆయన అన్నారు. మత రాజ్యాన్ని నెలకొల్పేందుకు లౌకిక తత్వాన్ని మంటగలిపేందుకు బీజేపీ తహతహ లాడుతుందన్నారు . అధికారం చేపడితే రుణమాఫీ తో పాటు పింఛన్ల

ఇస్తామన్న పాలకుల మాటలు ఏమయ్యాయన్నారు. గతంలో మెడలు వంచి సాధించుకున్న ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా తూర్పు పొడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. పెరుగుతున్న అవసరాలు నిత్య నిధులు పెంచాల్సింది పోయి తగ్గించి కూలీలకు పనులు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ శక్తులకు మోడీ పేదల పక్షము, పెద్దల పక్షమో తేల్చుకోవాలని సవాల్ విసిరారు. రక్తహీనత మహిళలు చనిపోతున్నారని పిల్లలు సైతం పోషకంగా ఎదగడం లేదని ఆయన అన్నారు. అందుకే ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచాలని ఆయన కోరారు. రాజ్యాంగం సామాజిక న్యాయం లౌకిక తత్వ మీద జరుగుతున్న దాడిని లౌకిక ప్రజాస్వామ్యత మేధావులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న మతం మౌఢ్యానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు, భూపాల్, అరుణ జ్యోతి, ఎంవి రమణ, ధర్మానాయక్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, గీత, దేశ్యానాయక్ ,చింత ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇటిక్యాల : దేశంలో ఆర్థిక సంక్షోభం తలెత్తి ఆర్థిక మాంద్యం ఏర్పడటానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు టి. సాగర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, ఆర్థిక ప్రజా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య బస్ యాత్ర మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాకు చేరుకుంది. నిర్వహించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి దేశాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండ ఆదాయం పెంచకపోవడం వల్లే ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, దీని వల్ల ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని ఆయన విమర్శించారు. బ్యాంకు వడ్డీ రేట్లు పెంచడం వల్ల సంక్షోభాని నివరించలేమని, ప్రజలకు ఉపాధి కల్పించడం వల్లే సంక్షోభాలు నివారించ వచ్చున్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికి కొదిలేసి రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వ్యక్తులను, వ్యవస్థలను ప్రజా స్వామ్య గొప్పతనాన్ని దిగజారుస్తున్నారని విమర్శించారు. దేశాన్ని ఆర్థిక అగడంలోకి నెట్టి పాలకులు చోద్యం చూస్తున్నారని, విద్య వైద్య రంగాలను ప్రైవేటికరణ చేసి ప్రజల జీవన ప్రమాణాలు తగ్గించి సంక్షోభాలు పెంచి పోషిస్తున్నారు. వ్యవసాయ రంగం కార్పొరేటికరణకు కేంద్రం సిద్ధపడుతున్నది అని అందులో భాగంగానే కనీస మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించకుండా కాలయాపన చేస్తున్నాడన్నారు. ప్రజలు వివిధ రకాల ఆర్థిక సామాజిక ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడు పోరాటాలు చేస్తే ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి విభజన రాజకీయాలు చేస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.వి. రమణ, ఎస్.వి. రమ, విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు వి.వి. నర్సింహా, ఉప్పేర్ నర్సింహా, నర్మదా, స్థానిక నాయకులు రాజేష్, నర్సింహులు,రాజేష్,రఘు, రామకృష్ణ, మల్లేష్, పాల్గొన్నారు.

వనపర్తి : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి తెలంగాణలోని ఆ పార్టీ నాయకులకు దమ్ము.. ధైర్యం ఉంటే నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఒక్క ఇల్లునైనా తీసుకొచ్చి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. సాగర్ డిమాండ్ చేశారు. బిజెపి దేశంలో సృష్టిస్తున్న మత ఘర్షణలు, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సిపిఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లాలో ముగించుకొని వనపర్తి జిల్లాకు చేరుకుంది. జిల్లా పరిధి ఆరంభమైన పెబ్బేరు మండలం బ్రిడ్జి రంగాపురం గ్రామం దగ్గర బస్సు యాత్రకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వంద బైకులతో ఎర్ర టీషర్టులు ధరించి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ విజ్జు కృష్ణన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్‌లు పూలమాల వేసి ఘన నివాళులర్పించి యాత్రను ప్రారంభించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా డిపో రోడ్డులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యం.డి. జబ్బార్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు భూపాల్ , సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రమ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ జ్యోతి, ధర్మానాయక్, వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, డి.బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు మేకల అంజనేయులు, రాజు, డి. కురుమయ్య, గోపాలకృష్ణ, ఎ.లక్ష్మి, సాయిలీల, గంధం భగత్, తెల్లరాళ్లపల్లి సర్పంచ్ శాంతమ్మ, జిల్లాలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్‌లో..
























ఇటిక్యాలలో..

సీపీఐ(ఎం) పార్టీ విస్తరణకు లాల్ బాలగంగాధర్ రావు కృషి

మహబూబ్ నగర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన లాల్ బాలగంగాధర్ రావు ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ విస్తరణకు ఎంతో కృషి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కే. గోపాల్ అన్నారు. మంగళవారం లావు బాల గంగాధర్ రావు 20వ వర్ధంతిని సీపీఐ(ఎం) కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గోపాల్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలగంగాధర్ రావు అనేక నిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్రంలో పార్టీని విస్తరణ చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు.పుచ్చ లపల్లి సుందరయ్య , మాకినేని బసవ పున్నయ్య మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ తదితర ఉద్దండులతో కలిసి ఉమ్మడి రాష్ట్రంలో సీపీఐ(ఎం) ను అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి చంద్రకాంత్ ,జిల్లా కమిటీ సభ్యులు , రాజుకుమార్ మోహన్, నాయకులు మాణిక్యం రాజు , రామదాస్, ప్రశాంత్ , భరత్ ,ఎర్ర నర్సింలు పాల్గొన్నారు

కార్మికుడి కుటుంబానికి రూ. 20 లక్షలివ్వాలి



జడ్చర్ల :మండలంలోని పోలేపల్లి సెజ్ లో అరబిందో 16 వ యూనిట్ లో గుండె నొప్పితో యువకుడు మృతి కుటుంబానికి 20 లక్షలు చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికులు నరసింహులు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు మృతి చెందాడని యాజమాన్యం ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడుగా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించిందని ఆరోపించారు. కార్మికుడు పూర్తిగా కంపెనీ వాళ్ళ నిర్లక్ష్యంతో చనిపోయడని కుటుంబీకులు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. మృతి చెందిన కార్మికుడి భార్య , ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు.కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామం నుంచి పని కోసం అరబిందో యూనిట్16 లో గత కొంతకాలంగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేయుచున్నాడు నైట్ డ్యూటీ లో ఉండగా గుండె నొప్పి వచ్చిందంటూ పక్కన పని చేస్తున్న సిబ్బందికి తెలిసి వారు వచ్చేలోపే అక్కడే పడిపోయినాడని యాజమాన్యం లోపం వల్లనే చనిపోయడని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అరబిందో కంపెనీ గేటు దగ్గర ధర్నానుదేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ కుటుంబాన్ని కంపెనీ యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ షెడ్ లో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. దీనిపై దీనిపై కార్మిక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఉన్నతాధికారులు దీని మీద దృష్టి సారించి కంపెనీ యాజమాన్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుమలయ్య ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా చైతన్య చౌవాన్ జన్మదినం

రాజాపూర్ : వార్డ్ కౌన్సిలర్ బీఆర్ఎస్ యువ నాయకులు చైతన్య చౌహన్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాజాపూర్ పార్టీ యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి సభవాట్ రాజు నాయక్, నాయకులు వెంకటేష్ ,ప్రణీత్‌రెడ్డి, శ్రీశైలం, నిరంజన్, రంజీ, సంజీవ్,ప్రకాష్,రాజు శివ ,సందీప్,రవితేజ, ప్రశాంత్,సాయిబాబా, గౌతమ్, గోపి మహేందర్ రాథోడ్, అక్షర్ యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు

' మొక్కలు నాటిన.. ఒక్కటీ బతకలే '

బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 13వ జాతీయ గ్రామీణ అభివృద్ధి తనిఖీ నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రంలో 37 గ్రామ పంచాయతీ ఉన్నాయి రెండు గ్రామాలకు ఒక ఆడిటర్ నిర్వహించారు. 2020 మార్చి నుండి 2023 మార్చి వరకు జరిగిన కార్యక్రమాల వివరాలను సభా దృష్టికి తేగా సభ్యులు తీసుకోచ్చారు. కొన్ని గ్రామాలల్లో ఎవరికి వారే యమునా తీరే అంటూ నివేదికలు చదువుతున్నారు. సమాధానాలు చెప్పడం లేదు కొన్ని గ్రామాలల్లో మొక్కలు నాటకపోయినా మొక్కలు నాటినట్లు సృష్టించారు. ఉపాధి హామీ పనులు చేసిన వద్దనే రెండుసార్లు ఒకే వద్దచేసి ఎంపీపీ రికార్డులు చేశారు. ఒక్కటి కూడా విచారణకు రాకపోలేదు డీఆర్డీఏ జాతీయ సుల్తానా ఎంపీపీ కమల.ఎంపీడీవో కృష్ణారావు. ఎంపీ ఓ నజీరుద్దీన్, ఏపీవో రాజశేఖరరెడ్డి, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు .

హోటల్ యజమానులకు సీపీఆర్ శిక్షణ

మహబూబ్ నగర్ : జాతీయ రహదారి పక్కలో ఉన్న హోటల్ యజమానులు చిరు వ్యాపారం తప్పక సిపిఆర్ శిక్షణ తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహులు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం జడ్చర్ల లో సిపిఆర్ వారి ద్వారా జాతీయ రహదారికి ఇరుపక్కన గల హెూటల్స్ షాప్స్ మరియు చిన్న చిన్న చేతి వృత్తులు చేసుకునే వారికి అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినవారికి సిపిఆర్ చేయు విధానం గురించి శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలా మంది గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో ప్రతి ఒక్కరిలో సీపీఆర్ పై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తున్నందువల్ల ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఒక వ్యక్తి వివిధ కారణాల వల్ల (యాక్సిడెంట్ వల్ల, పాము కాటు, కుక్క కాటు, ఆసిడ్/పేష్టిసైడ్ లాంటివి సేవించి, కాల్చుకోవడం, నీటిలో పడడం) ఆపస్మరకస్థితి లో ఎలాంటి ఉలుకు పలుకు లేకుండా ఉండి ఉంటే ముందుగా అతని దగ్గరికి వెళ్లి తట్టి లేపుతూ తన యొక్క మెదడు ఉత్తేజపరిచేలా చేయాలి, అలా స్పందించకపోతే ఆ వ్యక్తి యొక్క నాడి పని చేస్తుందా లేదా అని పరీక్షించిన అనంతరం పని చేయని సందర్భంలో అంబులెన్స్ కి మరియు పోలీసులకి సమాచారం చేరవేసి అంబులెన్స్ వచ్చేవరకు సిపిఆర్ ప్రక్రియ ప్రారంభించాలి. దీనికోసం ఒక వ్యక్తి యొక్క ఛాతి మధ్య క్రింద భాగంలో రెండు చేతులతో ఛాతిపై ఒత్తుతూ ఒత్తిడి తేవాలి, అలా నిమిషానికి 100 నుండి 120 సార్లు కంప్రెసర్ చేయాలి. చాతిపై రెండు ఇంచుల లోతు వరకు ఒత్తిడి తెస్తూ సెకండ్ కి రెండు సార్లు చొప్పున కంప్రెసర్ చేయాలి. ఈ ట్రైనింగ్ నందు పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు,డీటీసీ డీఎస్పి రామారావు, రోడ్ సేఫ్టీ డిఎస్పి చంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

జడ్చర్ల : రాష్ట్రంలో జరుగుతున్న పేపర్ లీకేజీలలో 30 లక్షల నిరుద్యోగుల కుటుంబాలు రోడ్డున పడడానికి కారణమైన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన బిజెపి వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన దేశ రాజకీయాలను పరిపాలన వదిలేసి తిరుగుతున్నాడ నీ రాష్ట్రంలో మంత్రులు కబ్జాలు దందాలు సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి కేటీఆర్ కు అధికార యంత్రాంగం పై పట్టు లేదని అందుకే పేపర్ లీక్ అయిన కూడా సోయి లేకుండా పోయిందని అజ్ఞానంతో మాట్లాడుతున్నాయన నోటిని ఫినాయిల్ తో కడగాలని అన్నారు. ధరణి సమస్యలు గాని టీఎస్పీఎస్ పేపర్ లీకేజీలు గాని ఎంసెట్ పేపర్ లీకేజీలు కానీ అన్నీ కూడా మంత్రికి కేటీఆర్ కి సంబంధించిన శాఖలేనని అహంకార మే ఆయనకు లక్షణంగా మారిందన్నారు. కేటీఆర్ ఆదానితో ఫోటోలు దిగి ఇక్కడికి వచ్చి తిరిగి ఆదానిపైనే విమర్శలు చేస్తూ రాష్ట్రంలో మాత్రం బహుళ జాతి కంపెనీలకు అమెజాన్ లాంటి కంపెనీలకు ఎకరాల ఎకరాలను కేటాయిస్తూ వారితో కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు నరేంద్ర మోడీ పాలనను గమనిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శాంతి కుమార్ ప్రతాప్ రెడ్డి, నాగరాజు ,కౌన్సిలర్ రాజు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో యువతకు ఉద్యోగ అవకాశాలు

- వేలాదిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కృషి, పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ పరిధిలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి1843 మంది యువతకు వృత్తి నైపుణ్య సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ధ్రువపత్రాలను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ తరహాలో మహబూబ్ నగర్ జిల్లాలో సైతం సెట్విన్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నాలుగేళ్ల క్రితం న్యాక్ తరహాలో శిక్షణా సంస్థను ఏర్పాటు చేశామన్నారు. సెట్విన్ ద్వారా సుమారు 45 నుండి 50 ట్రేడ్లల్లో శిక్షణ పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 15 బ్యాచులు శిక్షణ పొందాయని, 2000 పైగా అభ్యర్థులు శిక్షణ తీసుకున్నారని తెలిపారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువత ఆయా వృత్తులలో వ్యాపారంతో పాటు, ఉద్యోగాలు సైతం చేసుకోవచ్చని తెలిపారు .టైలరింగ్ ,స్టిచ్చింగ్, ల్యాబ్ టెక్నీషియన్, మొబైల్ రిపేరీ, ఏసి తదితర రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, వీటన్నింటిలో మంచి నైపుణ్యంతో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని మంత్రి కోరారు. జిల్లాలో ఇకపై శిక్షణ పొందిన వారందరికీ స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. ఐటి కారిడార్ లో సుమారు 40 వేలకు పైగా మందికి ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమలను నెలకొల్పబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాకు పెద్ద పెద్ద పరిశ్రమలు రాబోతున్నాయని, అందువల్ల యువత ఖాళీగా ఉండకుండా ఏదో ఒక అంశంలో శిక్షణ పొందాలని సూచించారు. మహబూబ్ నగర్ జిల్లాలో గతంలో 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని, రహదారులు, ఆసుపత్రులు, శానిటేషన్ అధ్వానంగా ఉండేదని, అలాంటిది ఇప్పుడు ప్రతిరోజు మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్నామన్నారు. అధునాతన ఆసుపత్రులను, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, బైపాస్ రహదారులు, పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు, మెడికల్ కాలేజీ, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల నేరుగా ఉద్యోగాలతో పాటు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. నిరుపేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలే ప్రభుత్వ శిక్షణ పొందుతారని, పట్టుదల, కసితో శిక్షణ పొంది కుటుంబాలకు ఆర్థికంగా సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలుస్తున్నదని, జీడిపిలో ఎక్కువ భాగం మనమే ఇస్తున్నామన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఎక్కువ శాతం వరి ధాన్యాన్ని సేకరిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. వీటితోపాటు కంటి వెలుగు, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు వంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్నదని మంత్రి వెల్లడించారు. కులం మతం పేరిట రాజకీయాలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ విషయంలో విద్యార్థులు సామాజిక స్పృహతో వ్యవహరించాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ కె.నర్సింహ, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాసులు, సెట్మా మేనేజర్ విజయకుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ యూత్ సేవలు ప్రశంసనీయం

- రెడ్ క్రాస్ కార్యాలయంలో నూతన పరికరాల ప్రారంభోత్సవం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కరోనా సమయంలో అందరూ భయపడి ఇళ్లల్లో ఉంటే రెడ్ క్రాస్ లాంటి సంస్థలు ఎంతో కష్టపడి ప్రజలకు సేవలు అందించడం గొప్ప విషయమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కరోనా సమయంలో నిరంతరం ప్రజల మధ్యే ఉండి వారికి తామంతా అండగా ఉన్నామన్నారు. రెడ్ క్రాస్ జాతీయ కార్యాలయం నుంచి నూతనంగా మహబూబ్ నగర్ శాఖకు వచ్చిన సుమారు రూ. 15 లక్షలకు పైగా విలువైన బ్లడ్ బ్యాంక్ పరికరాలను మంత్రి ప్రారంభించారు. బ్లడ్ బ్యాగ్స్, రిఫ్రిజిరేటర్, ఎలిసా రీడర్, ఎలిసా వాషర్, రెండు డోనర్ కోచ్‌లు, రక్త సంచుల నాలుగు ట్రాన్స్ పోర్ట్ ఐస్ బ్యాగ్స్ ను మంత్రి పరిశీలించారు. రెడ్ క్రాస్ ద్వారా ప్రజలకు నిత్యం అదే స్థాయిలో సేవలు కొనసాగాలన్నారు. ఈ సందర్భంగా కొవిడ్ సమయంలో విశేషమైన సేవలు అందించినందుకు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించిన రెడ్ క్రాస్ కార్యవర్గాన్ని మంత్రి అభినందించి వారికి బంగారు పతకాలను అందించారు.



మన్యంకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా అత్యుత్తమైన సేవలు అందించిన ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన రెడ్ క్రాస్ యూత్ సభ్యులను మంత్రి ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. వారికి భవిష్యత్తులో స్థానికంగానే చక్కని ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి రెడ్ క్రాస్ సభ్యుల నుంచి బంగారు పతకం, మొమెంటో మరియు సర్టిఫికెట్ అందుకున్నారు. జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, వైస్ చైర్మన్ డా. శ్యామ్యూల్, కోశాధికారి జగపతిరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బెక్కెం జనార్దన్, కమిటీ సభ్యుడు రమణయ్య, ఆర్‌అండ్‌బీడీఈ సంధ్య పాల్గొన్నారు.



గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి : ఛైర్‌పర్సన్

కొత్తకోట : గర్భిణులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ సూచించారు.మంగళవారం మున్సిపల్‌కేంద్రంలోని అంగన్ వాడీ సెంటర్లలో ఛైర్‌పర్సన్ తన సొంత ఖర్చులతో గర్భిణులకు సీమంతం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పోషకాలున్న ఆహా రాన్ని తీసు కుంటూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పుట్టే పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ బరు వును చెక్ చేయిం చుకుం టూ తమ డేటాను ఎంట్రీ చేయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ రాధాకృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు చింతలపల్లి సంధ్యా రవీందర్‌రెడ్డి, పద్మ అయ్యన్న, నారాయణమ్మ వెంకట్ రెడ్డి, అంగన్‌వాడీ కో ఆర్డినేటర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

వనపర్తి : వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కౌన్సిలర్లు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం తరుణి బంక్విట్ హాల్లో వనపర్తి మున్సిపాలిటీ 2023బి24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ను రూపొందించేందుకు ప్రత్యేక సమావేశం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2023-24ఆర్థిక సంవత్సరనికి వనపర్తి మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ము న్సిపల్ అధికారులు 2023-24సంవత్సరనికి బడ్జెట్ అంచనా ఆదాయం, వ్యయం పై రూపుందించిన నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ బడ్జెట్ ద్వారా పట్టణం మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

తరలిన సీపీఎం నాయకులు



వీపనగండ్ల : వనపర్తి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహి ంచిన జన చైతన్య యాత్రకు వీపనగండ్ల మం డల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, బొల్లారం, సంగినేనిపల్లి, గోపాల్ దీన్నే తదితర గ్రామాల నుంచి సీపీఎం కార్యకర్తలు బైక్‌లపై తరలివెళ్లారు. సీపీఎంమండల కార్యదర్శి బాలిరెడ్డి, మండలనాయకులు మహబూబ్‌పాషా, కృష్ణయ్య,మురళి, సీహెచ్ వెంకటయ్య , ఈశ్వర్, ఆశన్న , సంగినేనిపల్లి సర్పం చ్ ఆర్. మౌలాలీ, రాంచం ద్రయ్యగౌడ్, ముత్యాలు, వెంకటస్వామి, రంగ స్వామి , బాల గౌడ్ ,శివ, నాగరాజు, వెంకటేష్ ,శంకర్ ,బుచ్చన్న, రవి, ఖాజాహుస్సేన్ , వెంకట స్వామి , నిరంజన్, శేఖర్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు తరలిన గిరిజనులు



పానగల్ : సీపీఎం జన చైతన్య యాత్ర వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సీపీఎం జనచైతన్య యాత్రకు భారీ ఎత్తున గిరిజనులు తరలి వెళ్లారు. కేంద్రంలో బీజేపీ మతోన్మాద విధానాలను ఖండిస్తూ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బాల్యా నాయక్ మాట్లాడుతూ బీజేపీ పాలలో గిరిజనులకు రక్షణ కరువైందన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీజేపీ పాలనను అంతమొందించాలని వారు కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వం విఫల మైందన్నారు. బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని గిరిజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ , గిరిజన జిల్లా నాయకులు బాబు, చిట్టెమ్మ , రాజు నాయక్, బాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- కౌన్సిలర్, సామాజిక కార్యకర్త



కొత్తకోట : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, సామా జిక కార్యకర్తఎస్. ఆర్.ప్రేమ య్యాలు ఆకా ంక్షించారు. మంగళవారం జే.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వ ర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఉచిత శిక్షణ తరగతుల విద్యార్థులు 25 మందికి ఎక్స్లెన్ మిలే ఫౌండేషన్ వారి సహకారంతో స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జే.ఎం. మిషేక్, మాజీ ఉపసర్పంచ్ ఎన్.జే.బోయజ్‌లు, టీజీపీఏ నాయకులు ఎన్. నవీన్ కుమార్ ,ఉపాధ్యాయులు జే.అమృతరాజు, రవి ప్రకా ష్, భార్గవి, మోహన్ ,రాజేష్ జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జే. సతీష్ రాజు , రాణి ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విండోలు బలోపేతం కావాలి : డీసీసీబీ డైరెక్టర్



కొత్తకోట : తెలంగాణ రాష్ట్రంలోని సింగిల్ విండో సొసైటీలు మరింత బలోపేతం కావడం అవసరమని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కొట్టం వంశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సొసైటీలకు పూర్వ వైభవం వచ్చిం దని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చాలా వరకు సొసైటీలు బలోపేతమయ్యాయని గుర్తుచేశారు. అప్పుల్లో ఉన్న సొసైటీలు ఇప్పుడు లాభాల బాటలో నడుస్తున్నాయని అన్నారు. కొత్తకోట సింగిల్ విండో సొసైటీలో ఇప్పటికీ 5,483మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని సూచించారు. ఇప్పటివరకు 985మంది రైతులకు రూ.5కోట్ల 72లక్షలు రుణాలు అందజేసినట్లు తెలిపారు. దీర్ఘకాలిక రుణాలు రూ. కోటి 82లక్షలు ఉందన్నారు. 88 మందికి 67లక్షలు బంగారుపై రుణాలు అందించినట్లు వివరించారు. 247 మంది చిరువ్యాపారులకు రూ. 3కోట్ల 18లక్షలు ఇచ్చామని తెలిపారు.సొసైటీ ద్వారా అమడబాకుల గ్రామంలో 400మెట్రిక్ టన్నుల గోదాం, రెండు ఎకరాల స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపారు. దంత నూర్‌లో బిల్డింగ్, నెల్విడిలో ఎకరా, సంకిరెడ్డి పల్లి గ్రామంలో 1.33 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రైతుల సహకారంతో దంతనూర్‌లో నూతన రైస్‌మిల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విండో ఉపా ధ్యక్షుడు శ్రీనివా సులు, సీఈఓ బాలరాజు, స్టాఫ్ అసిస్టెంట్లు రాఘవేంద్ర, చం దు, శివ, డైరెక్టర్లు దారమోని నాగరాజు, చాపల భాస్కర్, బాలకృష్ణారెడ్డి, గుంత సురేష్, రాజు, లక్ష్మీరాంలాల్ నాయక్, సువార్తమ్మ, అటెండర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

జెడ్పీ ఛైర్మన్ రాజీనామా చేయాలి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలో మంగళవారం జరిగిన జెడ్పీ సమావేశానికి జెడ్పీ చైర్మన్ తప్ప మిగతా జెడ్పీటీసీలు ఎవరూ కూడా వెళ్లకుండా బై కాట్ చేసినట్లు వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్ పార్టీ పదవికి రాజీనామా చేశాడు.. కానీ తను పార్టీ సింబల్‌తో గెలిచి తమందరి సహకారంతో నియమించామని, ఆయన ఇష్టానుసారంగా వ్యక్తిగత కారణాలవల్ల పార్టీని వీడారని, కానీ తన పదవిని వీడేలేదని పేర్కొన్నారు. జెడ్పీటీసీల ఆమోదంతోనే చైర్మన్ అయ్యారన్న విషయం మరిచి ఆయన చరిత్రను వివరించడం సరైనది కాదని , పదవికి రాజీనామా చేస్తేనే మేము జెడ్పీసమావేశాలకు హాజరవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రఘుపతిరెడ్డి ,భీమన్న, సౌమ్య నాయక్ ,భార్గవి ,లక్ష్మి, పద్మ, కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి

పెబ్బేరు : మండలంలోని గుమ్మడం గ్రామంలో నర్సరీలోని కల్లుగీతకు సిద్ధంగా ఉన్నా 25 ఈత చెట్లను జేసీబీతో తొలగించారని గ్రామ వార్డు మెంబర్ రాఘవేందర్‌గౌడ్ పంచాయతీ కార్యదర్శి బాలరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కొందరూ గౌడ కులస్తుల జీవనోపాధిపై దెబ్బకొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈతచెట్లను తొలగించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

దశదినకర్మలో.. కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ డీసీసీబీ డైరెక్టర్ కీ.శే కురుమన్న దశదినకర్మను సింగంపేటలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జుబేర్, వినయ్ కుమార్‌రెడ్డి, పాషా, శ్రీధర్ ,రఘు ,బాలగౌడు, ఆత్మకూరు మొగిలి గంగాధర్ గౌడ్ అయుబ్ ఖాన్ ,గణేష్, బుచ్చన్న సింగంపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, ఆత్మకూరు మండల కార్యవర్గ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దెదించడమే లక్ష్యం : సీపీఐ(ఎం)

- దమ్ము, ధైర్యం ఉంటే..పేదలకు ఇల్లు ఇవ్వండి
- హామీలు అడిగితే .. అరెస్టులు, జైళ్లా..?
- తెలంగాణకు బీజేపీ చేసింది శూన్యం
- జిల్లా కేంద్రంలో ఎర్రదండు బైక్ ర్యాలీ



నవ తెలంగాణ - వనపర్తి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించడమే లక్ష్యం అని, తెలంగాణలోని ఆ పార్టీ నాయకులకు దమ్ము.. ధైర్యం ఉంటే నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఒక్క ఇల్లునైనా ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ. సాగర్ డిమాండ్ చేశారు. బీజేపీ దేశంలో సృష్టిస్తున్న మత ఘర్షణలు, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లాలో ముగించుకొని వనపర్తి జిల్లాకు చేరుకుంది. జిల్లా పరిధి ఆరంభమైన పెబ్బేరు మండలం బ్రిడ్జీ రంగాపురం గ్రామం దగ్గర బస్సు యాత్రకు సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వంద బైకులతో ఎర్ర టీషర్టులు ధరించి నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి సీపీఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు విజ్జు కృష్ణన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్‌లు పూలమాల వేసి ఘన నివాళులర్పించి యాత్రను ప్రారం భించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా డిపో రోడ్డులో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జ బ్బార్ అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా సాగర్ మాట్లాడుతూ దేశంలో 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ మతోన్మాద, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో యాత్ర కొనసాగు తోందన్నారు. అధికారంలో తొమ్మిదేళ్లపాటు ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎంతమందికి ఇండ్లు నిర్మించి ఇచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణలో దమ్ము.. ధైర్యం ఉన్న బీజేపీ నాయకులు ఉంటే మోడీతో మాట్లాడి కనీసం ఒక్క ఇల్లునైనా తెలంగాణకు గానీ, వనపర్తి జిల్లాకు గానీ తీసుకురావాలని అన్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో పలుదఫాలుగా చర్చించాక స్థలం ఉండి ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలకు మూడు లక్షలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. మూడు లక్షలకు బదులు ఐదు లక్షలు ఇవ్వాలని, అలాగే కేంద్రం కూడా పది లక్షలిస్తే నిరుపేదలకు గూడులేని బాధతీరుతుందని పేర్కొన్నారు.మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చాక సంపదనంతా కార్మికులను దోచి పెద్దలకు పంచుతో ందన్నారు. ఇదే విషయమై అడిగిన ఎంపీలు, ఎమ్మెల్యే, ప్రతి పక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తోందన్నారు. ఈ డీని ఉపయోగించి దాడులు చేస్తుం దన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్న రాష్ట్రాలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూకలతో దా డులకు తెగబడు తోందన్నారు. దేశంలోని కార్మికవర్గంపై దాడి చేస్తోం దన్నారు. భూపాల్ మాట్లాడుతూ ఒక కుటు ంబం బతక డానికి నెలకు కనీసం రూ.26 వేలు అవస రమవు తాయనికేంద్ర ప్రభుత్వ కమిటీలే తేల్చా యన్నారు. ఆ కుటుంబానికి ఉపాధి మార్గాలను చూపా లన్నంటున్నందుకు కార్మిక చట్టాలను మొత్తం మార్చేసి హక్కులను హరిం చేం దుకు చట్టాలను తేవడం సిగ్గుచే టన్నారు. ఉన్న పథకాలకు నిధువ్వకుండా కార్పొరేట్ సంస్థలకు రాయితీలిస్తుందన్నారు. చాపకింద నీరులా మత విభజనతో ప్రజలను విడుగొట్టి పాలించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఉన్న జీవించే, పోరాడే, ఉద్యోగ, రిజర్వేషన్ హక్కులను హరిస్తోందన్నారు. ఎర్రజెండాను దేశంలో అంతం చేయడం బీజేపీ తరం కాదని హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రమా మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళల పట్ల బీజేపీ చిన్నచూపు చూస్తోందన్నారు. 'తెలంగాణ గడ్డలో.. నీ అడ్డా కుదరదు బిడ్డా' అంటూ బీజేపీని హెచ్చరించారు. మనకు తెలియకుండానే వంటింట్లోకి,బెడ్‌రూంలోకి బీజేపీ దూసుకొస్తోందని, కట్టుకునే బట్ట, తినే తిండిపై పెత్తనం చెలాయించాలని చూస్తోందని అన్నారు. ఈ స్థితిని మహిళాలోకం సహించదన్నారు. చిన్న పిల్లల నుంచి వయస్సుతో సంబంధం లేకుండా ముసలి వారిపైనా అత్యాచారాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనలపై నిలదీస్తే బయటికి ఎవరూ రామన్నారని, వంటింటి కుందేళ్లగా ఉంచాలనుకోవడం బీజేపీ పతనానికి పునాది అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మతో న్మాదం పెరిగిపోయిందన్నారు. లౌకికత్వం కలిగిన దేశంలో ఒక మతం, కులం కుంపటి పెట్టి బీజేపీ రాజకీయం చేయ డం మను వాద సిద్ధాంతాన్ని అమలు చేయడ మేనన్నారు. ఇలాంటి దుస్థితికి తీసుకొచ్చిన బీజేపీని రాష్ట్రంలో అధికారం రాకుండా కమ్యూనిస్టులంతా ఏకమై అడ్డుకుంటామన్నారు. వనపర్తి జిల్లా పరంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరైనా, ప్రపోజల్‌లో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. నిధులు ఇవ్వక.. 40ఏళ్లుగా రైల్వే ప్రాజెక్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గద్వాల- మాచర్ల, నాగర్‌కర్నూల్ -కొల్లాపూపూర్-నంద్యాల రైల్వే లైన్లు నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలో 20 వేల మంది నిరు పేదలకు ఇండ్లు లేవన్నారు. కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం ఐదు లక్షలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పెబ్బేరు పట్టణంలోని చౌరస్తాలో యాత్రనుద్దేశించి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్రాములు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే సీపీఎం యాత్రల ఉద్దేశమన్నారు. లైకిక, రాజకీయ, మిత్ర పక్షాలంతా కలిసికట్టుగా ప్రజలకు చైతన్యం చేసి బీజేపీని గద్దెదించాలన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ జ్యోతి, ధర్మానాయక్, వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, డీ.బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు మేకల ఆంజనేయులు,రాజు, డీ. కురుమయ్య, గోపాలకృష్ణ, ఎ.లక్ష్మి, సాయిలీల, గంధం భగత్‌తో పాటు తెల్లరాళ్లపల్లి సర్పంచ్ శాంతమ్మ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











నేడు ఎమ్మెల్యే ఆల రాక

కొత్తకోట : స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం ఉదయం 9గంటలకు కొత్తకోటకు వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మ పల్లి బాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ కులసంఘాల భవన నిర్మాణానికి భూమిపూజకి ఎమ్మెల్యే హాజర వుతున్నట్లు పేర్కొన్నారు. మున్సి పల్ కార్యాలయంలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

నేడు ఇంటర్వ్యూలు

కొత్తకోట : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మైనార్టీలకు 2022 - 2023 సంవత్సరంకు మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దర ఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని కమిషనర్ శ్రీని వాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు మైనార్టీ రుణాలకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఆన్లైన్ అప్లికేషన్ ఫారంతో పాటు ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో హాజరు కావాలని కోరారు.

స్ప్రింక్లర్ల పంపిణీ

కొత్తకోట : మండలంలోని కానాయపల్లి, అమడ బాకుల, కొత్తకోట, భూతుర్పార్, రామకిష్టపూర్ గ్రామాల్లో ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ ఆధ్వర్యంలో 75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లను రైతులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉద్యానపట్టు పరిశ్రమ అధికారి ఎస్.సురేష్ , వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మారేడు మారేడ్‌దిన్నే గ్రామానికి చెందిన సోషల్ మీడియా జర్నలిస్ట్ బోల్గం బాలరాజ్ తండ్రి రామకృష్ణ మెట్లపైనుంచి కిందపడి కాలు ఫ్యాక్చర్ కాగా చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ నాగర్ కర్నూల్ ఆసుపత్రికి వెళ్లి బోల్గం బాలరాజ్ తండ్రి రామకృష్ణను కుటుంబ సభ్యులను పరామర్శిం చి, జరిగిన విషయాలను తెలుసుకొని ఆస్పత్రి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, కొత్తపేట యువ నాయకులు చిత్రనాద్, బత్తుల శ్రీనివాసులు ఉన్నారు.

డాక్టరేట్ పొందిన జేఎల్ లక్ష్మికి సన్మానం

నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లెక్చరర్ తిప్పర్తి లక్ష్మి డాక్టరేట్ పొందిన సందర్భంగా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమెకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించి లెక్చరర్ ఉద్యోగం పొందడం పట్టుదలకు నిదర్శనమన్నారు. ఇలా ఉద్యోగం చేస్తూనే ఉన్నతమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేయడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. జోగినీ వ్యవస్థ పరిణామాలను తన పరిశోధనగా అధ్యయనం చేయడం సామాజిక స్పృహను సూచిస్తుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు పేదరికం, కష్టాలు మరిచి ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యం సాధించగలుగుతారని కలెక్టర్ సూచించారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మరికల్‌లో మంగళవారం నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటదాస్ ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇప్పటివరకు కంటి పరీక్షలు నిర్వహించిన రికార్డులను పరిశీలించారు. ఆయనతోపాటు వైద్యాధికారి డాక్టర్ ఎం స్వప్న, మరికల్ పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు, హెల్త్ సూపర్వైజర్ గౌస్, సిబ్బంది ప్రమీల, జ్యోతి, గ్రామ సర్పంచ్ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి యాదయ్య ఉన్నారు.

మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ

నవ తెలంగాణ - అచ్చంపేట

అచ్చంపేట మండలం మైనార్టీ భాగం అధ్యక్షునిగా మహమ్మద్ రఫీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ నియామక పత్రాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో వంశీకృష్ణ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తనపై నమ్మకంతో మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడిగా ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు అబీబ్, జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్‌అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మున్సిల్ కౌన్సిలర్ గౌరీశంకర్, ఖాదర్‌బాషా, కుంద మల్లికార్జున్, పవన్‌కుమార్ ఉన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: ఏఐఎస్ఎఫ్

నవ తెలంగాణ -కందనూలు



జిల్లా కేంద్రంలోని మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి నిఖితమృతిపై వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డీహెచ్‌పీఎస్, ప్రజాసంఘాలు, అమ్రాబాద్ మండలంలోని మన్ననురు గురుకుల పాఠశాల విద్యార్థిని నిఖిత మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ మధుగౌడు డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అధ్యాపకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి తప్పులను కప్పిపుచ్చుకో వడానికి విద్యార్థుల ప్రాణాలు తీస్తున్నారని, నిఖి త మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించడాన్ని సభ్య సమాజ సిగ్గుపడేలా చేసిం దన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకోవడానికి తల్లిదం డ్రులు పంపించాలంటే ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిఖిత కు టుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు కేశముల శివకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, శివశంకర్, వరుణ్, శివ, రాజు, నందు, చందు, శివకుమార్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన



నవతెలంగాణ- అచ్చంపేట

మండలంలోని హైస్కూల్ శ్రీ చైతన్య హైస్కూల్‌లో పోషణ పక్షంలో భాగంగా మంగళవారం కిశోర బాలికలకు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయడంతో ఏర్పడే ఇబ్బందులు ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై ఏసీడీపీవో కమల అవగాహన కల్పించారు. రక్తహీనత నివారించడానికి న్యూట్రిగార్డెన్, చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజూ చిరుధాన్యాలు ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వ్యక్తిగత పరిశుభ్రతలపై సూచనలు సలహాలు ఇచ్చారు. చిరు ధా న్యాల ఉపయోగాలు అనే అంశంపై పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమలో సూపర్వైజర్ విజయ, మణెమ్మ, రాజేంద్ర, రాధిక, గౌతమి స్కూల్ హెచ్‌ఎం ప్రవీణ్, హెచ్‌ఎం ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

మినీ లిఫ్టుకు నిధులు మంజూరు

కోడేరు: మండల పరిధిలోని రేకులపల్లి గ్రామపంచాయతీలోని రేకులపల్లి, ఒప్పి తండా రైతుల కోసం శాఖాపూర్ కేఎల్ఐ బ్రిడ్జి నుంచి తిరుపతయ్య చెరువులోని మినీలిఫ్ట్ రైతుల సాగునీటికోసం రైతులు ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక సర్పంచ్ లాల్‌సింగ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వి సుబ్బయ్య యాదవ్ ఎమ్మెల్యేబీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి రైతుల పంటలు ఎండిపోతున్నాయని తెలుపగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీడీపీ నిధుల నుంచి రూ.15 లక్షలు మినీ లిఫ్ట్‌కోసం కేటాయించారు. ఇందుకు రైతులు హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం సీఎం కేసీఆర్, మంత్రినిరంజన్‌రెడ్డి , ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలు తమ స్వయం శక్తితో ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలు మండలాలకు సంబంధించిన జిల్లా షెడ్యూల్ కులాలసేవ సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ అధ్వర్యంలో 33మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా అందిస్తున్న 2,50,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలు స్వయం ఉపాధిపొంది ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు ప్రజా ప్రతి నిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



చెరువు, కుంటల సంరక్షణకు..

ప్రణాళికలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు



రానున్న తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా భారీస్థాయిలో మొక్కలు నాటేందుకు నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఉన్న 1994 చెరువులు, కుంటల పరిధిలోని 1000 కిలోమీటర్ల పరిధిలో మొక్కలు పెంచడం, ప్రభుత్వ భూములు చెరువులు, కుంటలు సహా నీటివనరులను పరిరక్షించేందుకు అధికారులు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటిపారుదల డీఈలు, ఏఈలు మరియు ఆర్డీవోలు అధికారులు, తాహసిల్దార్లుతో రానున్న హరితహారం లో నీటి వనరుల సంరక్షణ మొక్కల నాటే కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 20 మండలాల వారీగా ఉన్న చెరువులు కుంటల భూముల పరిరక్షణకు రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయు క్తంగా సర్వే నిర్వహించి ఏప్రిల్ 10వ తేదీ నాటికి సమగ్ర వివరాలను అందజేయా లని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కుంట, చెరువు చుట్టూ ఎఫ్ టి ఎల్ పరిధిలోని భూముల పరిరక్షణకు ప్రతి చెరువు చుట్టూ మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న 9వ విడత హరితహారంలో భాగంగా నీటి వనరుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ హరితహార కార్యక్రమాన్ని నిర్వహించేలా రెవిన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు ప్రతి కుంటా చెరువును సందర్శించి ఏప్రిల్ 10వ తేదీ నాటికి ఎన్ని కిలోమీటర్ల పరిధి ఉంటుందో మరియు ఎన్ని మొక్కలు నాటవచ్చో అనే పూర్తి వివరాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పెంపకంతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులు, నీటి కుంటలు చెరువుల చుట్టూ ఎఫ్‌టి ఎల్ పరిధి భూముల చుట్టూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. అదేవిధంగా రానున్న వర్షాకాలంలో చెరువులు కుంటలు తినకుండా ముందస్తుగానే ప్రతిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గత సంవత్సరం భారీ వర్షాల వల్ల తెగిన కుంటల చెరువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మళ్లీ అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారుల నేతృత్వంలో చెరువులు, కుంటల సంరక్షణకు సర్వే నిర్వహించి మొక్కలు నాటే పూర్తి బాధ్యత రెండు శాఖలపైనే ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చెరువుకుంటల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతిలాల్ సభావత్, ఈఈ నీటిపారుదల శాఖ మురళి, పిడి డిఆర్డిఏ నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఆర్డీవోలు నాగలక్ష్మి, పాండు నాయక్, హనుమాన్ నాయక్, రాజేష్ కుమార్, డీఈలు, ఏఈలు, తాహసిల్దార్లు ఉన్నారు.

ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ర్యాంకులు సాధించాలి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పదోతరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షలు అయ్యేవరకు ప్రతి విద్యార్థి విద్యపైనే శ్రద్ధ వహించాలన్నారు. పట్టుదలతో విద్యార్థులు చదివి ర్యాంకులు సాధించి 10 /10 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి ,10వేల రూపాయలను వారిపై చదువుల కోసం అందిస్తామని వారు అన్నారు. పదోతరగతిలో ర్యాంకులు సాధించి, గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, వార్డుమెంబర్ గడ్డికోపుల ఎల్లయ్య, దేవేందర్, శంకర్, శివప్రకాష్, కవిత, స్వర్ణలత, మల్లేష్ రమేష్‌రెడ్డి, సీఆర్‌పీలు రమేష్‌రెడ్డి, ఈశ్వర్, ఉపాధ్యాయులు శ్రీమతి పార్వతమ్మ, మేరి సుల్తాన్, పి ప్రవీణ, కండిసాయి, శంకర్, శ్రీమతి షాహినాబేగం, రాఘవేందర్, స్వాతి వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.



ప్రతి బ్యాగులో మొక్క ఉండేలా చర్యలు తీసుకోవాలి: డీఆర్డీవో



నవతెలంగాణ - తిమ్మాజీపేట

నర్సరీలో ఏర్పాటుచేసే ప్రతి బ్యాగులో మొక్క ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో నర్సింగ్‌రావు అధికారులకు ఆదేశించారు. మంగళవారం మండలంలోని సముద్రంలో ఉపాధికూలీలు చేస్తున్న ఫీడర్ ఛానల్ పనిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు.. పనికి వచ్చిన అన్ని కుటుంబాలకు తప్పనిసరిగా వందరోజులు పనికల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి ప్రతి బ్యాగులో మొక్క ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నేరాలపల్లిలో ఉన్న నర్సరీని సందర్శించారు. ఆయనతోపాటు ఎంపీడీఓ కరుణశ్రీ, ఏపీవో నరసింహ, టెక్నికల్ అసిస్టెంట్ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి పారిజాత ఉన్నారు.

నేడు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

తిమ్మాజిపేట : ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా తన ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్న 53 మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగ ప్రదీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సీఎంఆర్ కల్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

నవ తెలంగాణ -వెల్దండ

ఇటీవల లింగారెడ్డిపల్లిలో గుండెపోటుతో మృతి చెందిన కొమ్ము కృష్ణయ్య కుటుంబాన్ని మండల మాదిగల ఐక్య వేదిక అధ్యక్షుడు మీసాల అంజయ్య పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాదిగల ఐక్య వేదిక తరుపున రూ. 10,500ల ఆర్థిక సహాయాన్ని బాధితకుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక నాయకులు సోమయ్య జంగయ్య, తక్కళ్ళపల్లి శేఖర్, కొయ్యల పుల్లయ్య వెంకటయ్య, దేవయ్య, ప్రదీప్, దేవదాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

- ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్

నవతెలంగాణ -తెలకపల్లి

విద్యార్థులు ప్రణాళికతో చదివితే పదోతరగతి పరీక్షలలో 10/10 ఫలితాలు సాధించడం కష్టమేమి కాదని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని సిద్ధార్థ మోడల్ హైస్కూల్లో జరిగిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. చదువు పట్ల శ్రద్ధ ఎంత అవసరమని నిరంతరం చద వడం కంటే మధ్యలో విరామం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు సమయానికి తినాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పదోతరగతిలో అత్యుత్తమ ఫలితాలు ఎలా సాధించాలో విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా జెడ్పీపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి, మండల పీర్టీయూ అధ్యక్షుడు భోగరాజు చంద్రశేఖర్ మా ట్లాడుతూ.. చదువు పట్ల నిర్లక్ష్యం తగదని ప్రణాళికతో చదివితే ఉత్తమమైన ఫలితాలు సాధిం చవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల కర స్పాండెంట్ ఎం విజయగౌడ్, ఉపాధ్యాయులు వెంకటయ్య, మల్లేష్, రాము, సతీష్, ఆంజనేయులు ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ -కంద నూలు

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాసవీక్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిపల్లిలో వాసవీక్లబ్ రీజినల్ చైర్మన్ అఫీషియల్ విసిట్ సందర్భంగా మంగళవారం గుడిపల్లి ఉన్నత పాఠశాలలో వాసవీక్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతి రమణ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలురాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదక రమైన వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పదిసంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన మన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్పకానుక మన విజయమేనని ఆయన అన్నా రు. అనంతరం జిల్లా అడిషనల్ ట్రెజరర్ గం ధం ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యా ర్థులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్న తమ సంస్థ ద్వారా కార్యక్రమాలు నిర్వహి స్తూ వారికి సహాయ సహకారాలు అంది స్తామని తెలియజేశారు. అనంతరం వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతి రమ ణకుమార్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం గుడిపల్లిపాఠశాలలో 10/10 సాధిం చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ ఓరుగంటి శ్రీనివాసులు, వాసవీక్లబ్ కార్యదర్శి కంచర్ల శ్యాంసుందర్, ట్రెజరర్ పోల రవికుమార్, గుడిపల్లి సర్పంచ్ అల్లమ్మ, విద్యకమిటీ చైర్మన్ చిన్నయ్య, గ్రామపెద్దలు నరసింహారెడ్డి, బిల్ల కంటి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ మండల నాయకురాలు డి చంద్రకళ



నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ మండల నాయకురాలు డి చంద్రకళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సీఐటీయూ ఆధ్వర్యంలో సీసీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ఫ్‌ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26వేల రూపాయలు ఇవ్వాలని, 10 లక్షలు సాధారణ భీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సెర్ఫ్‌నుంచి ఐడీకార్డులు ఇవ్వాలని గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు చెల్లించాలని, వీవోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువ ఉందని ఎస్‌హెచ్‌జీలకు వీఎల్ఆర్ అభ్యాసం డబ్బులు చెల్లించాలని ఎస్‌సీహెచ్ జీవీఏ లైవ్ మీటింగ్స్ రద్దుచేయాలని అర్హులైన సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని తదితర డిమాండ్లతో ఏప్రిల్ 2వరకు సమ్మెలోకి వెళ్తున్నామన్నారు. అనంతరం సీసీ నిరంజన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నీలమ్మ, కార్యదర్శి నాగలక్ష్మి, కోశాధికారి ఖాజాజి, గౌరవ అధ్యక్షురాలు సీఐటీయూ మండల నాయకురాలు డి చంద్రకళ, వీవోఏలు ఫర్హాద్‌బేగం, అరుంధతి, విజయ, నాగలక్ష్మి ఉమా, మహాలక్ష్మి, సుధాభాగ్య, హరిత తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై దాడి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు అటవీశాఖ బేస్ క్యాంపు సిబ్బందిపై అక్రమంగా అడవిలోని కలపను ఆటోలో తరలిస్తున్న దుండగులు బేస్ క్యాంప్ సిబ్బంది, ఫారెస్ట్ బీట్ అధికారి దాసరి మాసయ్యపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాడిలో తీవ్ర గాయాలైన మాసయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. దాడికి పాల్పడ్డ దుండగులపై కేసునమోదు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

గాంధీ కుటుంబంపై కుట్రలు తగదు..

- ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో మాజీ మంత్రి నాగం



నవతెలంగాణ -కందనూలు

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవల మత విద్వేషాలకు వ్యతిరేకంగా ప్రజలంతా కలిసి ఉండాలని 4080 కిలోమీటర్లు చేసిన పాదయాత్రతో వివిధ రాష్ట్రాలలో ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూడడం పార్లమెంటులో ఇటీవల ఆదాని అంబానీల ఆస్తుల పెంపుదలపై నిలదీయడం సహించలేక రాహుల్ గాంధీపై కుట్రపూరితంగా అనర్హత వేటు వేయడం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ, సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ సభ్యులు బాలాగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంతోపాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని, పెద్ద నోట్ల రద్దు జీఎస్టీలతో ప్రజలపై భారం మోపడమే తప్ప సామాన్యులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఎన్నో త్యాగాలకు సిద్ధపడిన గాంధీ కుటుంబంపై కుట్ర పూర్వకంగా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అప్రజా స్వామీకంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. 9సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంగా మారిందని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని పార్టీలు ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాక్షేత్రంలో నిరసన జ్వాలలు ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు, తాడూరు మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, బిజినపల్లి మండల అధ్యక్షుడు సుహాసన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, శ్రీకాంత్‌రావు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిదలరాము, కౌన్సిలర్లు నిజామోద్దీన్ సునింద్ర, సుల్తాన్ పాల్గొన్నారు.

రవికుమార్‌కు ఐక్యత ఆర్థిక సహాయం..



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన రవికుమార్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. రవికుమార్ ఆరోగ్య పరిస్థితిని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ద్వారా రూ. 5 వేలు మంగళవారం రవికుమార్ కు అందజేశారు. రవికుమార్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని రాచూరులో నూతనంగా నిర్మిస్తున్న వీరనాగమ్మ దేవాలయం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 50 వేల విరాళం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ రాఘవేందర్ , జర్నలిస్ట్ మల్లేష్, దుబ్బ రాములు, లక్ష్మయ్య ,ఎల్లయ్య, గిరి, శంకర్, జయరాం, ప్రహ్లాద్, వంశీ, వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్, వెంకటయ్య, మల్లయ్య ముదిరాజ్, వెంకటయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని అల్లంతోట బావి, కల్యాణవాగు తండా, రామోజీతండాలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నిధులతో సర్పంచ్ ఇస్లావత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.10 లక్షల తో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో రూ. 10 లక్షలతో ఎన్ఆర్ ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. గ్రామాలను అన్నివిధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టి కడురామ్, శంకర్‌నాయక్, ఉపసర్పంచ్ ఇస్లావత్‌శీను, నందకిషోర్, మార్కెట్ డైరెక్టర్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్, నాయకులు ఇస్లావత్ సుధీర్, ఇస్లావత్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల కేంద్రంలోని బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు మత్స్య శాఖ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భూమి పూజ చేస్తున్నారని బీఆర్ఎస్ మండల కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయసమ్మేళనం కార్యక్రమం ఇట్కుర్‌లోని శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీనాయకులు కార్యకర్తలు, అభిమానులు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో అధ్యక్షుడు రైతుబంధు అధ్యక్షుడు బీసీ, ఎస్సీ మైనార్టీ యూత్ అధ్యక్షుడు హాజరు కావాలని ఆయన కోరారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

- పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంతరెడ్డి



నర్వ: మహనీయుల విగ్రహాలను ఏర్పాటుచేసు కోవడం ఎంతో అభినందనీయమని పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంతరెడ్డి అన్నారు. మంగళ వారం రాయికోడులో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డి నివాసంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమవంతుగా విరాళాన్ని అందించాలని కోరడంతో తక్షణమే స్పందించి రూ.21 వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు పీఏసీఎస్ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, మైనారిటీ నాయకులు మన్సూర్ పాష, పాతర్చెడ్ శ్రీనివాసులుగౌడ్, నిర్మాణ కమిటీ సభ్యులు పి.రవికుమార్, జీ.ఆంజనేయులు, ఉప్పరి రవికుమార్, మల్లన్‌కోటి శంకర్, మ్యాతారి గోపాల్, కందుకూరి శ్రీనివాసులు, రాము, అశోక్, బ్యాగరీ శివ శంకర్, కందుకూరి చింటు, టి.రమేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కోసం కృషి

- చైర్మన్ సాసం రామకృష్ణ



నవ తెలంగాణ -ఊట్కూర్

గ్రంథాలయ అభివృద్ధికోసం తనవంతు కృషిచేయడం జరుగుతుందని జిల్లాగ్రంథాలయ చైర్మన్ సాసం రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రంథాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. వేసవికాలం ఉండడంతో పాఠకులకోసం నీటిసౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రంథాలయంలో కరెంట్‌సమస్య ఏర్పడిందని వెంటనే సమస్యను పరిష్కారంచేసి అదనంగా రెండు ఫ్యాన్లుఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రంథాలయంలో అదనంగా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయానికి నూతన పుస్తకాలు వచ్చాయని, అలాగే పేద విద్యార్థుల చదువుల నిమిత్తం మండల గ్రంథాలయంలో త్వరలో కంప్యూటర్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. గ్రంథాలయ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పాఠకులకు సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. గ్రంథాలయంలో నెలకొన్న ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సిబ్బందికి సూచించారు.

అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ అమ్మవారు, పరుశరామ స్వామి వారిని మున్సిపల్ చైర్మన్ దంపతులు బీఎస్‌కళావతి కేశవ్ మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారితో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్‌కుమార్ మున్సిపల్‌చైర్మన్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన జమ్ములమ్మ అమ్మవారి అనుగ్రహంతో పట్టణ ప్రజలు రైతులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలు అందరూ సుఖసంతోషలతో ఆయురారోగ్యలతో అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ అభిలాష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్లు లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మంగళవారం మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు చీఫ్ సూపరింటెంట్ నరసింహులు డిపార్ట్మెంటల్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. ఈ పరీక్షలలో భాగంగా ఈరోజు రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలకుగాను మొత్తం 83మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 77మంది హాజరైనట్లు 6మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలియజేశారు. మంగళవారం పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు శేఖర్, కృష్ణమాచారి తనిఖీ చేసినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోగల వార్డ్ నెంబర్ 12లో మంగళవారం సీసీరోడ్డు పనులకు వార్డుకౌన్సిలర్ దొడ్డి వరలక్ష్మి కథలప్ప భూమిపూజ చేసిపనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీయూఎఫ్ ఐడీసీఫండ్స్ ద్వారా నిధులు విడుదలైనట్లు తెలిపారు. 480మీటర్ల సీసీరోడ్డుకోసం పనులను ప్రారంభించినట్లు తెలిపారు. సీసీరోడ్డు పనులకోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొడ్డి కథలప్ప, వినోద్, హసన్డిన్, లక్ష్మప్ప, మల్లేష్, గోపివీరప్ప, విజయ్, కిష్టప్ప, పాల్గొన్నారు.

నేడు తైబజార్ వేలం

మరికల్: మండలంలోని పంచాయతీ ఆధ్వర్యంలో తైబజార్‌వేలం పాటను బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూరగాయల బజార్‌వేలంపాట కార్యక్రమానికిగాను తై బజార్‌వేలం పాట పాడేవారు ఒక గంట ముందుగా 50 వేల రూపాయలను డిపాజిట్ చేయాలన్నారు. ఈ తైబజార్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు వార్డుసభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ఆర్టీసీ అధికారుల సర్వే

మరికల్ : మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న ఖాళీ స్థలాన్ని ఉమ్మడి జిల్లా ఆర్టీసీ డిప్యూటీ సోమయ్య మంగళవారం పరిశీలించారు. ఈ స్థలంను సర్వే అధికారులతో సర్వే పనులను నిర్వహించారు. ప్రభుత్వం ఆర్టీసీకి అప్పగించిన 30 గుంటలు భూమిని పరిశీలిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఆర్టీసీ డిప్యూటీ సోమయ్య వివరించారు. ఈ స్థలంలో త్వరలోనే వ్యాపార పరంగా మరికల్ మండల కేంద్రం అభివృద్ధికి సెట్టర్లు వేసే ఆలోచనలను జిల్లా అధికారులు చేస్తున్నారని వివరించారు. ఈ వారం రోజుల్లోపు ఆర్టీసీకి అప్పగించిన స్థలాల్లో రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి జిల్లా స్థాయి అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఎస్‌ఓ జంగయ్య ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్దెలబండలో కంటివెలుగు

మల్దకల్: మండలంలోని మద్దెలబండ గ్రామపంచాయతీలో రైతు వేదిక దగ్గర నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. మద్దెలబండలో 151 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందులో 55 మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేసినట్లు వైద్యులు తెలిపారు. ఎల్కూరు గ్రామ పంచాయతీలో హెల్త్ సబ్ సెంటర్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో ఈరోజు 149 మందికి ఉచిత కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దెల బండ డాక్టర్ ప్రణీత మరి అదే విధంగా ఎలుకూరు డాక్టర్ నవీన్ కంటి పరీక్షలు నిర్వహించారు. అక్కడున్న ఆశా, ఏఎన్ఎంలకు ఎవ రూ ముందుగా వస్తే ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వరుస క్రమంలో పంపాలని వారికి వివరించారు. కంటివెలుగుపై ప్రజలకు అవహగాన కల్పించాలని ప్రజల సెంటర్కు వచ్చే విధంగా చూడాలని సూచించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీలో యువతకు అవగాహన

కందనులు: జిల్లాలోని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల (9వ తరగతి) విద్యార్థులకు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ విద్యార్థుల కోసం "యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్ " "యువ విజ్ఞాని కార్యక్రమం" - 'యువికా' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డీఈవో గోవిందరాజులు ఒక ప్రక టనలో తెలిపారు. దేశ భవిష్యత్ యువతలో సైన్స్ అండ్ టెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ యువ విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్లపై ప్రాథమిక జ్ఞానాన్ని అందించడానికి భారతీ య అంతరిక్ష పరిశోధనా సంస్థ పాఠశాల పిల్లల కోసం "యంగ్ సైంటిస్ట్ ప్రో గ్రామ్ " "యువ విజ్ఞాని కార్యక్రమం" - 'యువికా' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. www. isro.gov.in/YUVIKA.html రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నంబర్‌కు 9000989726 సంప్రదించాలన్నారు.

పల్లె దవాఖానాను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ -నర్వ

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సంకల్పంతో గ్రామాల్లో ప్రారంభించిన పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాయికోడులో నిర్మించినా నూతన పల్లె దవాఖానను ఎంపీపీ కే జయరాములుశెట్టి, సర్పంచ్ డి సుశీల శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. మారుమూల ప్రాం తాల్లో మొట్టమొదటగా అన్ని రంగులతో పల్లె దవఖానాను మొదటి సారిగా రాయికోడులో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో అందించే వైద్యానికి మించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియోగిం చుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో బెడ్లు, ఇతర వైద్య పరికరాలను, టెక్నీషి యన్లను అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి బెడ్లతోపాటు, టెక్నీషియన్లను, వైద్యులను, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లవేళలా సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ వీణావతి, ఉప సర్పంచ్ సాయి అన్నగౌడ్, వైద్యాధికారి కృష్ణప్రియ, పల్లె దవాఖాన డాక్టర్ వెంకట రమణ, ఎంపీడీవో రమేష్‌కుమార్, మిషన్ భగీరథ ఏఈ వెంకటేశు, పంచా యతీ రాజ్ ఏఈ జై మారుతి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కిరణ్ ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రాయి కోడ్ గ్రామస్తులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, ఖాజా మైనొద్దీన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ- ధరూర్

గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో పోషణఅభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పక్షోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ విద్యార్థినీ విద్యార్థులకు, బాలింతలకు గర్భిణులకు విటమిన్లతో కూడిన ఆహారాన్ని అందజేయడంతోపాటు మహిళల్లో రక్తహీనతను నశింపజేయడానికి నాణ్యమైన ఆహారాన్ని అంగన్వాడీలు పంపిణీ చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, బాలామృతం ప్యాకెట్ పాలు పప్పు విటమిన్లతో కూడిన పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీడీపీవోలు, సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి శ్యామ్యామ్ పిల్లలకు సంబంధించిన లిస్టు వారితో ఉండాలన్నారు. వయస్సుకు తగిన బరువు ఉండేలా పౌష్టికాహారం అందజేయాలన్నారు. అనారోగ్య పరిస్థితులతో బరువు తక్కువగా ఉన్నారని అంగన్వాడీ సూపర్వైజర్లు తెలపగా సమీప ఆసుపత్రిలో పిల్లలను పరీక్షలు చేసి పోషకాహారలోపంతో బరువు తక్కువ ఉన్నారా లేదా తెలుసుకోవాలన్నారు. వయసుకు తగిన బరువు ఉండేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాలామృతం, పోషకపదార్థాలు అందజేసేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదాబేగం మాట్లాడుతూ.. ఏప్రిల్ 3వరకు పోషణ పక్షంకార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన నిర్వహిస్తామని, 3-5 సం పిల్లలకు పోటీలు నిర్వహిస్తామని, గర్భిణులకు పోషకాహారం, చిరుదాన్యాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పోషణ అభియాన్ సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డీఆర్ డీఏ ఉమాదేవి, ఆరోగ్య వైద్య అధికారి ఇంచార్జి డాక్టర్ శశికళ, డీఈవో సిరాజుద్దీన్, శ్రీధర్‌రెడ్డి, శ్వేత ప్రియదర్శిని, ప్రసాద్‌రావు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్‌లకు అమ్మేస్తున్న బీజేపీ

- సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ



నవ తెలంగాణ -కొల్లాపూర్

ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్‌లకు బీజేపీ అమ్మేస్తున్నదని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శివవర్మ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో రాజు గారి బంగ్లా వద్ద జన చైతన్యబస్సు యాత్ర విజయవంతం చేయాలని బైక్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ రూ.23 కోట్ల మందినీ పేదలుగా చేశారన్నారు. దేశమంటే అంబానీ, ఆదానిల సొత్తుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నూనె, గ్యాస్, పెట్రోల్ , డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారని ఆరోపించారు. విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాల పైన ఒత్తిడి చేస్తా ఉన్నాడని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త చట్టాలను తీసుకొచ్చి హక్కులను కాల రాస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన కులాలకు రిజర్వేషన్లు నీరుగార్చేందుకు కేంద్రం పూనుకున్నదని, ప్రభుత్వ రంగ సంస్థల్ని అప్పనంగా అమ్మేస్తా ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తూ ప్రజాస్వామ్యం మీడియాపై దాడులు చేస్తున్నారన్నారు. అందుకే సీపీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీజేపీ మతోన్మాద విధానాల వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య బస్సుయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. 29న హైదరాబాదు నడి బొడ్డున భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరవుతున్నారన్నారు. సీపీఎం పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండీ సలీం, రామకృష్ణ, మల్లేష్, గోపాల్, కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తినిరాజు బసవలింగం, బాలకృష్ణ, సత్తిరెడ్డి, బాలయ్య, శివశంకర్, రాజేష్, కురుమయ్య పాల్గొన్నారు.

పలుఅభివృద్ధి పనులకు భూమి పూజ

గట్టు: మండలంలోని తప్పెట్ల మరుసులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో బీసీ ఎస్సీ,మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) , మరియు 41 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 5 లక్షల వ్యవంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు అంతకుముందు ఎమ్మెల్యేకి సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కాసేపు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఏ విధంగా చదువుకుంటున్నారు.. మంచిగా చదువుకొని ఈ రెండు, మూడు నెలలు చదువుపై శ్రద్ధ పెట్టాలి. మీ గ్రామానికి మండలానికి గద్వాల నియోజకవర్గం రాష్ట్రంలో మంచి గుర్తింపు తీసుకురావాలని, అత్యున్నత మార్కులు సాధించాలని సూచించారు. అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , ఎంపీపీ విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, మండలం అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, ఎంపీటీసీ పారిజాతం, మండలం కోఆప్షన్ నెంబర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గద్వాల తిమ్మప్ప, రాము కురుమన్న, తిమ్మప్ప గౌడ్, మధుసూదన్ రెడ్డి, జయన్న , గోవిందు, తిమ్మప్ప, కార్యకర్తలు, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.



ఇన్వెస్టిగేషన్ వర్టికల్‌ను అందజేసిన ఎస్పీ

నవతెలంగాణ -మాగనూర్

మాగనూరు ఎస్ఐ నరేందర్ కి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇన్వెస్టిగేషన్ వర్టికల్‌ను నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రివార్డ్ అందుకోవడం జరిగింది. కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ దాఖలు చేసినందుకు ఈ రివార్డు వరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మాగనూరు ఎస్సై నరేందర్ వారికి మక్తల్ సీఐ సీతయ్య, మాగనూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

మతోన్మాద రాజకీయాలు చెల్లవు



నవతెలంగాణ- బిజినేపల్లి

మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు టీ సాగర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆ పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర మమ్మాయిపల్లి మీదుగా బిజినపల్లికి చేరుకున్నది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా దగ్గర పార్టీ నాయకులు టీ సాగర్ మాట్లాడుతూ ఈ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు పెంచి మామూలు జనానికి ఇబ్బంది కలిగే విధంగా చేస్తుందన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ బీజేపీని గద్దె దించే వరకు ఎర్రజెండా పార్టీ సిద్ధమైందని, ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని సీపీఎం పార్టీ కోరుతుందన్నారు. దేశంలో జనగణ మాదిరిగానే కుల గన జరగాలని కోరారు. ఈ విధానం ద్వారా ఆయా కులాలు బలంగా తయారవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, ఆర్ శీను, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అంతటి కాశన్న, మండల కార్యదర్శి సూర్య పాక హనుమంతు , శుభకర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని లిటిల్‌స్టార్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యాబోధనలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్‌స్టార్ హైస్కూల్ పాఠశాల కరస్పెండెంట్ పి. ఉమామనోహర్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు బోధించడం చాలా సంతోషకరమని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ప్రతి విద్యార్థి చేరుకోవాలని ఎల్లవేళలా విద్యార్థిని విద్యార్థులకు తమ సహాయక సహకారాలు ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు, రేణుక టీచర్, ఉష టీచర్, సంగీత్ సార్, క్రిస్టఫర్ సార్ తదితరులు పాల్గొన్నారు.

బోధకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు



నవ తెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని అవుసలోనిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో 1,2 తరగతులు చదువుతున్న పిల్లలకోసం ఏర్పాటుచేసిన బోధకాల (ఫైలెరియా) వ్యాధి నిర్ధారణ పరీక్ష విజయవంతమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1,2 తరగతుల్లో మొత్తం 56మందికి గాను 56మంది బోధకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నట్టు ఆయన తెలిపారు. వ్యాధి నిర్ధారణ అనంతరం ఎవరికీ ఆ వ్యాధి లక్షణాలు లేవని అందరి పిల్లలకు నెగటివ్ వచ్చినట్టు పర్యవేక్షకులుసురేష్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ప్రహల్లాద్, ఏఎన్ఎంలు గోవిందమ్మ, చిట్టెమ్మ, సుజాత, ఆశాకార్యకర్తలు అనసూయ, శంకరమ్మవైద్య బృందం సభ్యులు అశోక్ పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించిన కలెక్టర్..

నవతలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి పట్టణంలో మంగళవారం డబుల్ బెడ్రూం దరఖాస్తుదారుల లబ్ధిదారులను కలసి ఎలాంటి తప్పిదాలు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక టీంలు చొరవ తీసుకుని పారదర్శకంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎవరూ అధైర్యపడొద్దంటూ లబ్ధిదారులకు భరోసా కల్పించారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ కేశవ్, కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

జనచైతన్య యాత్రకు తరలివెళ్లిన మండల కార్మికులు, పార్టీ నాయకులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో జరిగే జనచైతన్య యాత్రకు అచ్చంపేట మండలం లోని కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏల్ దేశ్యానాయక్, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, చింతల కృష్ణయ్య, చంద్రయ్య, రాములు, లక్ష్మయ్య ధర్మ బాలస్వామి, నిర్మల, రజిత, సాయిలు తదితరులు తరలివెళ్లారు.

మెగా రక్తదాన శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని జెడ్పీ మైదానంలో నెల 30న శ్రీరామనవమి సందర్భంగా వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మెగారక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2250మంది యువతి, యువకులు, పార్టీ కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న వేసవీకాలాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో రక్తా నిల్వల కొరత లేకుండా తన జన్మదినం సందర్భంగా ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు మెగారక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ, నాగర్‌కర్నూల్ మహబూబ్నగర్, వనపర్తి, హైదరాబాద్ జిల్లాల బ్లడ్‌బ్యాంక్ నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన ప్రారంభం

నవతెలంగాణ- మల్దకల్

మండలం పరిధిలోని శెట్టి ఆత్మకూర్‌లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్లె దువాఖాన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యేకు సర్పంచ్, నాయకులు శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌళిక సదుపాయాలు, వైద్యసదుపాయాలు లేక పేదల ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారని అన్నారు. ప్రతి గ్రామీణ ప్రాంతంలో నుంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యం అందుబాటులో ఉండాలని, పల్లె దువాఖానా ఏర్పాటుచేసి అన్ని వసతులతో సౌకర్యాలతో, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేటర్ స్థాయిలో అన్ని రకాల సంబంధించిన వైద్యులను ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ శివమణి, ఎంపీటీసీ మండల అధ్యక్షుడు రాయుడు, వైద్యులు, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో శరీరానికి తగిన పోషకాలు



నవతెలంగాణ - మిడ్జిల్

ఐసీడీఎస్ ప్రాజెక్టు జడ్చర్ల ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షంలో భాగంగా మంగళవారం కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన నిర్వహించారు. చిరుధాన్యాలలో ఉండే ఐరన్ శాతం గురించి విద్యార్థులకు ఐసీడీఎస్ సూపర్ వైజర్లు కల్పన, సావిత్రి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు వాడాలని సూచించారు. ఈ అవగా హన కార్యక్రమం పోషకాహార పక్షోత్సవాలు పక్షం రోజులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ.. నిత్యం మనిషి తీసు కునే ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడంతో శరీరానికి అవసరమయ్యే పోష కాలు సమపాలలో అందుతాయని అన్నారు. అనంతరం కిషోర బాలిలకు, గర్భిణులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ క్యారక్రమంలో అంగన్వాడీ టీచర్లు లీలావతి, రంగమ్మ మంజుల, పద్మ నర్మద, ఎమ్మల్య తదితరులు పాల్గొన్నారు.

రామాయణం అనుసరించిన కుటుంబంలో సంతోషం

ఊట్కూర్: రామాయణం తెలుసుకొని అనుసరించిన కుటుంబం సుఖ సంతులతో ఉంటుందని ఉమ్మడి పాలమూరు జిల్లా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్య నిర్వాహకులు ఉగాది పురస్కార గ్రహీత రామాచారి అన్నారు. మండలంలోని బిజ్వార్ ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో రామాయణ సప్తాహం ఉపన్యాసం 5వ రోజు రామాయణం - ఇంటింటి కథ అనే అంశం పై ఉమ్మడి పాలమూరు జిల్లా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు, ఉగాది పురస్కార గ్రహిత రామాచారి ప్రవచనాలు చేశారు. నేటి సమాజంలో ప్రతి వ్యక్తి రామాయణంలోని విషయాలు తెలుసు కుని విశ్వకళ్యాణం కోసం పనిచేయాలని సూచించారు. సంస్కృతి సాంప్రదా యాలు కాపాడుతూ భారత దేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు. టీటీడీ ఉపన్యాసకులు నాగశివలక్ష్మి, డి.కృష్ణయ్య, పూజారి నర్సింహచారి, భక్తులు సుధాకర్‌రెడ్డి, హెచ్.నర్సింహా, రామాంజనేయులు, మహేష్‌గౌడ్, నాగిరెడ్డి, శివారెడ్డి, దత్తప్ప, వెంకప్పగౌడ్, హన్మంతు, డి.నర్సింహా, ఆంజనేయులు, రాము, నర్సింహరెడ్డి, పాల్గొన్నారు.